అనంతపురం/శ్రీ సత్యసాయి



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 26 జూలై 2024 పేజీలు : 04

# తుంగభద్ర డ్యాంలో 20గేట్లు ఎత్తి నీటిని విడుదల



**రాయదుర్గం, జూలై 25 ప్రభాతవార్త:**

ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు వరప్రదాయినీ అయిన తుంగభద్ర జలాషయంలో రోజు రోజుకు వరద నీరు చేరుతుండటంతో అధికారులు అప్రమత్తమై గురువారం డ్యాంలో ఉన్న 20గేట్లు ఎత్తి 45,000వేల క్యూసెక్కుల వరద నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేశారు. తుంగభద్ర ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో 97,272వేల క్యూసెక్కులు ఉందని అధికారులు వెల్లడించారు. నేడు ఉదయం నుండి 33క్రస్ట్ గేట్ల ద్వారా కిందకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. తుంగభద్ర జలాషయంలో వరద నీరు అధికంగా వస్తుండటంతో గేట్లను ఎత్తి నీటిని వదులుతున్నామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన అనంత టిడిపి నేతలు



మంత్రి సవితమ్మతో అనంతపురం టీడీపీ నేతలు



మంత్రి అచ్చన్నాయుడుతో అనంతపురం టీడీపీ నేతలు

**అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ మ ంత్రి సవితమ్మ, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంన్నాయుడులను అనంతపురం అర్బన్ తెలుగుదేం పార్టీ మాజీ కార్పోరేటర్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ నగర అధ్యక్షులుకృష్ణకుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు బిఎస్ మున్వర్ జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మణికంట బాబు రాష్ట్ర బెస్త సాధికార కమిటీ సభ్యులు మెకా షణ్ముక తదితరులు ని మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఆకాశం మేఘావృతమవుతున్నా కురవని వర్షం..!

**-వర్షం కురిస్తే విత్తనం వేయడానికి రైతుల ఎదురుచూపులు**

**-3.7 లక్షల హెక్టార్లకు 80వేల హెక్టార్లలోనే పంటల సాగు**

**-38వేల హెక్టార్లకే పరిమితమైన ప్రధాన పంట వేరుశెనగ సాగు**

**-విత్తుకు అదును దాటిపోతుండటంతో రైతుల్లో ఆందోళన**



ఉరవకొండ ప్రాంతంలో దట్టంగా కమ్ముకున్న మేఘాల దృశ్యం

**ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త**

గత పక్షం రోజులుగా నిత్యం ఆకాశం మేఘావృతమవుతున్నా వర్షాల జాడే లేకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఊళ్లు, పంటలు మునిగిపోతుండగా అనంతపురం జిల్లాలో మాత్రం చిరు జల్లులు తప్ప పదునైన వర్షాల జాడే లేకపోవడం రైతులను కలవరపెడుతోంది. ఖరీఫ్ పంట కాలం ప్రారంభంలో భారీ వర్షాలే కురిసినా సరిగ్గా విత్తనం వేసే సమయంలో వర్షాల జాడే లేకపోవడంతో ఈ ఏడాది ఖరీఫ్ పంట కాలాన్ని కోల్పోక తప్పదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. దుక్కి దున్ని పొలాలను చదును చేసుకొని ఎరువులు చల్లుకొని విత్తనాన్ని సిద్ధం చేసుకున్న రైతులు వర్షాల కోసం ఆకాశంవైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ యేడాది ఖరీఫ్ పంట కాలంలో జిల్లాలో 3.70 లక్షల హెక్టార్లలో పంటలు సాగు కానుండగా ఇందులో వేరుశెనగ సాధారణ సాగు విస్తీర్ణం 1.97 లక్షల హెక్టార్లు, కంది 58వేల హెక్టార్లు, ఆముదం 30వేల హెక్టార్లలో సాగు కానుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. అయితే ఇప్పటివరకు 80వేల హెక్టార్లలో మాత్రమే పంటలు సాగు అయినట్లు తెలుస్తుండగా అందులో వేరుశెనగ దాదాపు 38వేల హెక్టార్లు, పత్తి 15వేల హెక్టార్లు, కంది 25వేల హెక్టార్లు, ఇతర పంటలు మరో 2వేల హెక్టార్లలో సాగు అయ్యాయి. ప్రతి రోజూ ఆకాశం మేఘావృతమవుతున్నా భారీగా వీస్తున్న ఈదురుగాలులకు తుంపర జల్లులు మినహా పదునైన వర్షాలు కురవని పరిస్థితులు నెలకొంటున్నాయి.

మరో వారం పది రోజుల్లో వర్షాలు కురవకపోతే ఇదివరకే కొన్ని ప్రాంతాల్లో అరకొర తేమలో వేసిన వేరుశెనగ ఎండిపోనుంది. వ్యవసాయశాఖ అధికారులు మాత్రం ఆగస్టు మొదటి వారం వరకు వేరుశెనగ విత్తనం వేసుకోవచ్చని చెబుతున్నా ఆగస్టులో విత్తనం వేస్తే పంట చేతికందే అవకాశాలు అంతంత మాత్రమేనని రైతులు చెబుతున్నారు. కాగా జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు వేసిన వేరుశెనగ వాడుముఖం పడుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



గత నెలలో వేసిన వేరుశెనగ పంట వాడుముఖం పడుతున్న దృశ్యం

# రూ.50వేలు ఇస్తావా...

# డీలర్‌షిప్ రద్దు చేయాలా

**- అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఓ అధికారి బెదిరింపులు**

**- 4 మంది డీలర్ల రాజీనామా - మొదలైన రాజకీయ పైరవీలు**

**అనంతపురం, జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి**

" రూ.50వేలు ఇస్తావా, లేదంటే నీ డీలర్‌షిప్ రద్దు చేయాలా... చెప్పిన మాట వినకుంటే క్రిమినల్ కేసు కూడా పెడుతాను. చెప్పిన డబ్బులు ఇవ్వకుంటే రాజీనామా లెటరు ఇవ్వు" అంటూ అనంతపురం అర్బన్ తహశీల్దార్ కార్యాలయ ఓ అధికారి స్టోర్ డీలర్లను బెదిరించిన సంఘటన గురువారం అనంతపురం ఆర్డీవో కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. వెరిఫికేషన్ పేరుతోను, కొత్తగా ఖాళీగా ఉన్న స్టోర్ డీలర్ల నియామకం పేరుతోను ఓ అధికారి వసూళ్ల పర్వానికి తెరదీశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న అనంతపురం అర్బన్ కంట్రోల్ రూంలో కూర్చుని రెండు రోజులుగా ఈ తతంగం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ఒత్తిడిని భరించలేక కొందరు ఆయనతో వాగ్వివాదానికి దిగారు. ఇది కాస్తా పెద్దది కావడంతో అక్కడకు పోలీసులు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఖాళీగా ఉన్న 9 స్టోర్ డీలర్లకు గాను 6 మందికి కేటాయించారు. నలుగురు స్టోర్ డీలర్లు ఆయన ఒత్తిడిని భరించలేక, రూ.50వేలు ఇవ్వలేక రాజీనామా లేఖలను ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి స్టోర్ డీలర్ల నియామకంపై చర్చ సాగుతూనే ఉంది. గత ప్రభుత్వ మద్దతుదారులను తొలగించి టిడిపి అనుయాలకు కేటాయిస్తారనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే చెప్పిన వారికి స్టోర్ డీలర్లుగా తీసుకున్నట్టు సమాచారం. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి డీలర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆర్డీవో కార్యాలయం వద్ద ఓ అధికారి చుట్టూ గుమిగూడిన స్టోర్ డీలర్లు

# మాతృ మరణాలు అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూలై 25 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి మాతా శిశు మరణాల సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది జూన్ వరకు జరిగిన 17 మాతృమరణాలల్లో ఆరు కేసులను కలెక్టర్ సమీక్ష చేశారు. జిల్లాలో జరిగిన మాతృమరణాలకు గల కారణాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి.దేవి వివరించారు. మాతృమరణాలు నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. మరణానికి గల కారణాలు తెలుసుకుని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా వైద్యులు తమ సిబ్బంది ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్‌న ప్రాజెక్ట్ వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రీషన్ ఫుడ్‌ను వారు సంపూర్ణంగా తీసుకునేలా చూసి రక్తహీనతతో బాధపడకుండా చూడాలని ఆదేశించారు. అలాగే మాతృమరణం జరిగినప్పుడు జిల్లా నోడల్ టీం కూడా క్షేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీస్త్రీని 12 వారాలలోపు రిజిస్టర్ చేసుకుని ఆమెకు అన్ని రకాల వైద్య పరీక్షలు వైద్యసేవలు అందించాలని తెలిపారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించకూడదని ప్రతి గర్భిణీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా బిడ్డ పెరుగుదల లేకపోయినా హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రతి నెలా జరిగే ఆశాడే రోజున వైద్యులు తమ సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు తల్లి, బిడ్డకేజ్ సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంతిమంగా ఏ శిశువు జన్మిస్తూ మరణించకూడదని ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఈబి.దేవి, డిసిహెచ్‌ఎస్ డిఐఒ డాక్టర్ యుగంధర్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ నవీన్‌కుమార్, లక్ష్మన్న, హేమలత పాల్గొన్నారు.

# సాగు, తాగునీటికి నిధులు మంజూరు చేయించండి

**- ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**శింగనమల, జులై 25 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విన్న వించారు. గురువారం అసెంబ్లీ సమావేశ భవనంలో ఆమె రాష్ట్ర ముఖ్య మం త్రి నారా చంద్రబాబునాయుడుని, మంత్రి నిమ్మల రామానాయుడుని వేరు వేరుగా కలిసి నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిఆర్ డ్యాం ప్రధాన గేట్లు, ఐదవ డిస్ట్రిబ్యూటరీ కాలువపై క్షుణ్ణంగా వివరించారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవ సరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

పుట్లూరు, యల్లనూరు మండల రైతులకు అవసరమైన సాగునీరు అందించే గండికోట కాలువ సమస్యను ఆమె వారి దృష్టికి తీసుకొచ్చారు. సాగు, తాగునీటి సమస్యను తీర్చేం దుకు అవసరమైన నిధులు మ ంజూరు చేయాలని కోరారు. ఎంపి ఆర్ డ్యాం మరమ్మత్తులు, గండి కోటను క్షేత్ర స్థాయిలో పరిశీ లించి నియోజకవర్గ రైతన్నల సమ స్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వివరిం చడంతో నారా చంద్ర బాబునా యుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపినట్లు ఆమె తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ ఆకస్మిక తనిఖీలు



**తాడిపత్రిఅర్బన్, జూలై 25 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ గురువారం తాడి పత్రి పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు, సిఐ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్‌ఐలు జిల్లా ఎస్‌పి మురళీకృష్ణకు ఘనస్వాగతం పలికారు. అనంతపురం జిల్లా ఎస్‌పి పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. పోలీసుస్టేషన్‌లో రికార్డులను తనిఖీలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడుతూ ముఖ్యంగా ఎవరైతే రౌడీషీటర్స్‌గా వున్నారో వారిపై దృష్టి పెట్టాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం తలెత్తకుండా చూడా లని పోలీసు అధికారులకు సూచించారు. అలాగే ఇసుక రవాణా చేస్తున్న వారిపై కూడా దృష్టి పెట్టాలని జిల్లా ఎస్‌పి పోలీసు అధికారులను ఆదేశించారు.

◄ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ

# రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలి..

**- కదిరి టౌన్ అప్‌గ్రేడ్, రూరల్ పోలీస్‌స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రత్న**

**కదిరి, జులై 25 ప్రభాతవార్త**

కదిరి టౌన్, అప్‌గ్రేడ్, కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్లను జిల్లా ఎస్పీ వి.రత్న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌లోని లాకప్, ఉమెన్ హెల్ప్‌డెస్క్, రకాల నిర్వహణ, లాకప్ గదులు పోలీస్‌స్టేషన్ పరిసరాలాలను పరిశీలించారు. కదిరి టౌన్, సర్కిల్ పరిధిలోని శాంతి భద్రతల గురించి చర్చించారు. సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలన్నారు. లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను పరిశీలించారు. ఆ కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో బీట్ విధులకెళ్లే సిబ్బందికి ఏమి చేయాలో బ్రీఫ్ చేసి పంపాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. మొహరం వేడుకల నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మట్కా, పేకాట, గాంజా, నాటుసారా తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. జిల్లాఎస్పీతోపాటు డిఎస్‌పి శ్రీలత, సిఐలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



లాకప్ గదులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

# అధ్యక్షా ఇది విన్నారా..!

**- రైతులకు పిల్లను ఇవ్వడం లేదు**

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి**

**తాడిపత్రిఅర్బన్, జూలై 25 ప్రభాతవార్త**

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి గురువారం జరిగిన అసెంబ్లీ సమా వేశాల్లో పలు కీలక అంశాలను తలెత్తారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డుతూ తాడిపత్రి నియోజ కవర్గానికి తుంగభద్ర నుండి రావాల్సిన నీటి వాటా అందిం చాలన్నారు. దిగువనున్న తాడి పత్రి, శింగ నమల, గుంతకల్లు ప్రాంతాలకు నీరు అందించాలన్నారు. తాను నియోజ కవర్గంలో పర్యటిస్తున్న సమయంలో ఒక యువకుడిని ఎలా వున్నావు తమ్ముడు కుశలంగా వున్నావా నీకు ఎంత మంది పిల్లలు అని అడు గగా తనకు 39 సంవత్సరాలని ఇంకా పెళ్లికాలేదని అనగా మరి ఎందుకు పెళ్లి చేసుకోలేదనగా ఆ రైతు తనకు ఎవరు పిల్లనిచ్చేవారు లేరని సమాధానం ఇచ్చాడన్నారు. అతని వేదన అసెంబ్లీలో వినిపించాలనుకున్నాని రైతు బాగుంటే రాజ్యం బాగుంటుదని అందకే మా తాడిపత్రి నియోజక వర్గానికి నీరు అందించి రైతులను కాపాడాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కోరారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

## ఎలుగుబంటి దాడిలో కర్బూజా పంట నష్టం



పంట పొలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 25 ప్రభాతవార్త

మండలంలోని ధురదకుంట గ్రామానికి చెందిన వంశీ అనే రైతు సాగు చేసిన కర్బూజా పంటను ఎలుగుబంట్లు ధ్వంసం చేశాయని తెలిపారు. తెలుసుకున్న అటవీ శశాఖ అధికారులు రాత్రిపూట ఎలుగుబంటి కోసం అక్కడే గాలింపు చర్యలు చేపట్టారు. ఫారెస్ట్ సిబ్బంది మల్లికార్జున నరేష్‌నాయక్‌లు ఉన్నారు.

## ఎలుగుబంట్ల దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలు





ఎలుగుబంటిని పట్టుకోడానికి వచ్చిన ఫారెస్ట్ సిబ్బంది

ఎలుగుబండి దాడిలో గాయపడ్డ రవిచంద్ర

బ్రహ్మసముద్రం జూలై 25 ప్రభాతవార్త,

మండంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రంలో రెండు ఎలుగుబంట్లను కనుగొన్న రైతు తిమ్మయ్యపై ఎలుగుబంట్లు దాడిచేసి రైతును తీవ్రగాయాలపాలు చేశాయి పక్కనేవున్న మరోరైతు రవిచంద్రపై ఎలుగుబంట్లు దాడిచేసి తలబాగం చెవులదగ్గర తీవ్రగాయంచేసి అధిక రక్తశ్రవం వస్తున్న రవిచంద్రను వైద్యం నిమిత్తం కళ్యాణదుర్గం హాస్పేటల్‌కు తీసుకెళ్ళారు విషయం తెలుసుకోన్న ఫారెస్ట్ అఫీసర్ మణికుమార్ సిబ్బందితో కలిసి ఎలుగుబంట్లను వ్యవసాయ క్షేత్రంలోవున్న వాటిని ప్రజల సాయంతో తరిమారు.

## గ్రామంలో కాలనీలు పరిశుబ్రంగా వుంచండి ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఓపిఆర్‌డి

బ్రహ్మసముద్రం జూలై 25 ప్రభాతవార్త,

మండంలోని యస్ కోండాపురం గ్రామంలో సర్పంచ్ వనిత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభలో ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు మాట్లాడుతూ గ్రామంలో వందశాతం ఓడియస్ గ్రామంగా తీర్చి దిద్దడంలో అధికారులు ముందుండి పనిచేయాలని అన్నారు.గ్రామాలలో మురుగునీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని విషజ్వరాలు రాకుండా చూడాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి మంచినీటి ట్యాంక్‌లను శుబ్రం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ముందే రైతులపై దాడికి యత్నించిన ఫ్యాక్టరీ యాజమాన్యం...



సిపిఐ నాయకులతో వాగ్వివాదానికి దిగుతున్న ఫ్యాక్టరి యాజమాన్యం

రాయదుర్గం, జూలై 25 ప్రభాతవార్త:

ఫ్యాక్టరీలో కాలుష్యం పై విచారణ చేయడానికి వచ్చిన పొల్యూషన్ అధికారుల ముందే ఫ్యాక్టరీ మేనేజర్లు మరియు సిబ్బంది రైతులపై దాడికి యత్నించడం సరికాదని, కాలుష్యాన్ని దుమ్ము, దూళిని నియంత్రించి రైతుల పంట పొలాలను కాపాడండి అంటే రైతుల మీద దాడి చేయడానికి యత్నించిన స్పాంజ్ ఐరన్ పరిశ్రమల మేనేజర్ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం నియోకవర్గంలోని బొమ్మనహాళ్ మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను విచారణ చేయడానికి అధికారులు, సిపిఐ నాయకులు, రైతులు పంటల పొలాలను పరిశీలించ డానికి విచ్చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. నాగార్జున మాట్లాడుతూ బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో ఐదు స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు వెలిశాయని, ఇవి దాదాపు 18సంవత్సరాల అవుతున్నాయని, ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటి వరకు కాలుష్యం వల్ల పంట పొలాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఎన్నోసార్లు యాజమాన్యాలకు రైతులు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సిపిఐ, ఏపి రైతు సంఘం నాయకులు కలుపుకొని నిరంతరం కొన్ని రోజుల నుండి పరిశ్రమల నుండి వెదజల్లే విశ వాయువుల కాలుష్యాన్ని నియంత్రించి పంట పొలాలను ప్రజలను అనారోగ్యానికి గురవుతున్న చిన్నపిల్లలు, వృద్ధులు పొలాల్లో వెళ్లేటువంటి రైతులకు చర్మపు వ్యాధులు ఇలా రకరకాల కారణాలతో ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. కానీ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మాత్రం చీమకుట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఫ్యాక్టరీల నుండి ప్రతి ఎకరానికి రూ.15వేల నుండి రూ.30వేలు ఇవ్వాల్సి ఉంటే రైతులను తీవ్రంగా అన్యాయం చేస్తూ కేవలం రూ.1800, రూ.2,600ఇస్తూ వారి పంట నష్ట పరిహారానికి జమ కడుతున్నారన్నారు. ఈ విషయంపై సిపిఐ, రైతు సంఘం నాయకులు అడిగితే పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారన్నారు. పంట పొలాలను రక్షించడానికి, కాలుష్యాన్ని నియంత్రించడానికి గత కొన్ని రోజులుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికి గురువారం అనంతపురం పొల్యూషన్ అధికారులు రైతుల పంట పొలాల్లోకి విచారణ చేయడానికి రావడంతో రైతుల పంట పొలాల్లోకి వచ్చిన కంపెనీ మేనేజరున్ల రైతులకు మేలు చేస్తామని చెప్పడం పోయి రైతులు మీద దాడి చేయడానికి యత్నించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు పొల్యూషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలుగచేసుకొని రైతులకు మేలు చేసే రకంగా ముందుకు వెళ్లాలని ఏపి రైతు సంఘం, సిపిఐ పార్టీల తరుపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో నేమకల్లు రైతుల సమస్యలు తీరేంతవరకు ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని, ఉన్నతాధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏపి రైతు సంఘం నాయకులు కొట్రేష్, గురుస్వామి, తిప్పేసాన్వమి, నర్సింహులు, రైతులు గోవిందప్ప, ప్రకాష్, అనుమంతప్ప, సిద్దన్నగౌడ, క్రిష్ణయ్య, రామాంజి, మల్లప్ప, వాసికేరిలతో పాటు దాదాపు 40మంది రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్



తహశీల్దార్‌కు సూచనలు ఇస్తున్న సబ్‌కలెక్టర్

లేపాక్షి, జూలై 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి రెవెన్యూ కార్యాలయాన్ని పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించి సిసి కెమెరాలను అమర్చాలను తహశీల్దార్ బాలనరసింహులుకు సూచించారు. కార్యాలయం చుట్టూ కిటికీలు, తలుపులు మరింత భద్రంగా వుంచాలని సూచించారు. కిటికీల ద్వారా ఎట్టి పరిస్థితుల్లో కూడా మట్టి కూడా లోపలికి రాకూడదని అధికారులకు తెలిపారు. మదనపల్లిలో జరిగిన సంఘటన మరెక్కడ పునరావృతం కాకూడదని తహశీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, పాల్గొన్నారు.

## రాజకీయ వైరంతోనే ఆదెప్ప(ఆదికేశవులు) హత్య



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

రాయదుర్గం, జూలై 25 ప్రభాతవార్త:

రాయదుర్గం మండల పరిధిలోని మెచ్చిరి గ్రామంలో నెల 9వ తేదీన రాత్రి హత్యకు గురైన కొత్తపల్లి ఆదికేశవులు(ఆదెప్ప) కేవలం రాజకీయ వైరంతోనే హత్య కాబటినట్లు డిఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. హత్యలో ప్రధాన ముద్దాయిలైన 10మందిని గురువారం సాయంకాలం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలుపుతూ వివరాలను మీడియాకు వెల్లడించారు. మెచ్చిరి గ్రామంలో మృతుడు ఆదికేశవులుకు కాపు చంద్రశేఖర్‌రెడ్డి (ప్రస్తుత సర్పంచ్ ఉలెమ్మ కుమారుడు) వర్గీయుల మధ్య కొన్ని సంవత్సరాల నుండి రాజకీయ విభేదాలు ఉన్నట్లు గత ఒక్కటిన్నర సంవత్సరం క్రితం గ్రామంలో ఒక గడ్డివాము విషయంలో గొడవలు జరుగగా ఇరువర్గాలపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు విషయంలో ఇరువర్గాల వారు జైలుకు కూడా వెళ్లివచ్చారన్నారు. ఇందులో కొత్తపల్లి ఆదికేశవులు కూడా ముద్దాయిగా ఉన్నట్లు, ఈ రాజకీయ వైరంతో పాటు మెచ్చిరి గ్రామంలో ఆంజినేయస్వామి దేవాలయంకు గతంలో అర్చకులుగా ఉన్న పూజారి హనుమంతరాయుడు, పూజారి సత్యనారాయణలను తొలగించి వారి స్థానంలో గ్రామ సర్పంచ్ ఉలెమ్మ కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి వేరే అర్చకులను పూజలు నిర్వహించడానికి నియమించారు. అయితే ఇటీవలే రాష్ట్రంలో ప్రభుత్వం మారినందున గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరుపున నాయకుడిగా ఉన్న గొల్ల కొత్తపల్లి ఆదికేశవులు పాత పూజారులకు సపోర్టుచేసి గ్రామస్థులతో మాట్లాడి గత 6వ తేదీ నాడు ఆలయంలో పూజలు చేయించేందుకు పురమాయించారు. దీంతో ఆదికేశవులు గ్రామంలో నాయకుడిగా ఎదగడం ఓర్వలేక మరో పక్క పాతగొడవలు మనస్సులో పెట్టుకొని ప్రతి కారంతో ముద్దాయిలైన కాపు చంద్రశేఖర్(చంద్రశేఖర్‌రెడ్డి), గురికారి నవీన్, నామాల చంద్రశేఖర్‌రెడ్డి, మూడుముళ్ల ఆంజినేయులు, కాపు అచ్చిరెడ్డి, నామాల సందీప్‌రెడ్డి, కోళ్ల శ్రీకాంత్‌రెడ్డి, మూడుముళ్ల మారుతిరెడ్డి, కాపు మహేష్, కాపు శ్యామరాజు వీరితో పాటు ప్రధాన ముద్దాయిగా ఉన్న ఇటీవలే కోర్టులో లొంగిపోయిన కేశవరెడ్డితో కలిసి కర్నాటక రాష్ట్రం నాగసముద్రం గ్రామం పోవు దారిలో గురికారికుంట వద్ద కాపు కాసి హత్య చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు శ్రీనివాసులు, ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు పోయి వ్యాన్ బోల్తా..

రైతుల గోడు పట్టించుకునే విద్యుత్ అధికారులు లేరా....

కణేకల్లు, జూలై 25 ప్రభాతవార్త:



బోల్తా పడిన వ్యాను...

మండల కేంద్రంలో ఉండే లతీఫ్, ఆంజినేయులు, కుల్లాయి స్వామి ముగ్గురు రైతులు తన పొలంలోని ట్రాన్స్పార్మర్ మరమ్మతుల కోసం ఉరవకొండకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో వ్యాన్ బోల్తా పడి లతీఫ్ అనే రైతుకు చాతి నొప్పి రావడంతో మరో ఇద్దరికి స్వల్ప గాయాలతో కణేకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బళ్లారికి పంపించారు. రైతులు తెలిపిన వివరాల మేరకు కణేకల్లు విదఉ్యత్ కేంద్రం నందు రైతు సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని రైతులు వాపోతున్నారు. గత పది రోజుల క్రితం ఇదే ట్రాన్స్పార్మర్ కాలిపోవడంతో మరమ్మతుల కోసం జిల్లా కేంద్రం అనంతపురం తీసుకువెళ్లి మరమ్మతుల చేయించుకుని తిరిగి తమ పొలంలో బిగించామన్నారు. బిగించిన పది రోజులకే మరలా మరమ్మతులకి లోను అయిందని, అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో తామే వాహనంలో తీసుకెళ్లి ఉరవకొండలో మరమ్మతులు చేయించుకుని తిరిగి వస్తున్న సమయంలో వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడిందని తెలిపారు. అటుగా వస్తున్న రాయదుర్గం విలేఖరి లోకనాథ్ రైతును తమ కారులో ఎక్కించుకుని కణేకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. విలేఖరి చేసిన ఈ పనికి రైతులు శబాషన అని కొనియాడారు. కణేకల్లు మండలం అంటేనే వ్యవసాయానికి పెట్టింది పేరు కానీ ఇక్కడ విద్యుత్ సరఫరా ఎక్కువగా ఉంటుంది కాబట్టి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మా భాదలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేదని రైతులు తెలిపారు. వేలాపాలా లేకుండా విద్యుత్తు కోతలు, ట్రాన్స్పార్మర్ పాడైపోతే అధికారులు తీసుకువెళ్లి మరమ్మతులు చేయించి తిరిగి రైతులకు అప్పగించాలి కానీ ఏఈ నే ఉరవకొండకు పోయి చేయించుకోవాలని చెప్పడంతో ఉరవకొండలో ఏడి ప్రైవేట్ వ్యక్తులతో మరమ్మతులు చేయించుకోవాలని చెప్పడంతో రూ.6వేలు చెల్లించి మరమ్మతులు చేయించుకున్నామని రైతులు తెలిపారు. కానీ అధికారులు ఎవరూ తమ గోడు పట్టించుకోకపోవడంతో తామే స్వయంగా డబ్బు పెట్టుకొని మరమ్మతులు చేయించుకుంటామని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల సమస్యలు తీర్చేలా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో గాయపడిన రామకృష్ణ

డి.హీరేహాళ్, జూలై 25 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పులకుర్తి గేటు వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన రామకృష్ణ(35) అనే వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన రామకృష్ణ ద్విచక్ర వాహనంలో వస్తుండగా మైన్స్ లారీ ఢీ కొనడంతో అక్కడిక్కడే క్రింద పడటంతో తీవ్ర గాయాలపాలైయాడన్నారు స్థానికులు వెంటనే గమనించి 108 సహాయంతో బళ్లారిలోని విమ్స్ ఆసుపత్రికి చికిత్సకు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ధర్మవరంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి

- సిఐటియు మండల కమిటీ నాయకులు డిమాండ్

ధర్మవరం, జులై 25 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిఐటియు మండల కమిటీ నాయకులు

ధర్మవరంలో లేబర్ ఆఫీసును ఏర్పాటు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ జేవి.రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సిఐటియు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో అసంఘటిత కార్మికులు దాదాపు 20వేల మందికిపైగా ఉన్నారని, వారికి సంబంధించిన లేబర్ కార్డులను ఏర్పాటు చేసుకోవడం కోసం కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గతంలో ధర్మవరం ప్రాంతంలో లేబర్ ఆఫీస్ లేబర్ కోర్టు ఉండేదని, దాని ద్వారా స్థానికంగా వేలాది మంది కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేదని తెలిపారు. కానీ ఇటీవల పుట్టపర్తి జిల్లాగా ఏర్పాటు అయిన తర్వాత ధర్మవరంలో లేబర్‌ఆఫీసును కొత్తచెరువుకు తరలించడం వల్ల కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఫీతోపాటు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆధార్ డ్రైవ్



స్పెషల్ ఆధార్ డ్రైవ్‌లో అడుగుతున్న దృశ్యం

బెలుగుప్ప, జులై 25 ప్రభాతవార్త

మండల పరిధిలో కాలువపల్లి, సీర్పి గ్రామాల్లో ఉండే సచివాలయాలను తనిఖీ చేసి జిడబ్ల్యూ డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఆధార్, స్పెషల్ కాంప్లెక్స్‌పై సచివాలయంలో పని చేస్తునన ఉద్యోగస్తులపై షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో పని చేస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. అందులో భాగంగా షెడ్యూల్‌లో ఉండే ఆధార్‌లో మార్పులు చేర్పులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్‌ను పరిశీలించిన తహశీల్దారు హరినాథరావు



వంట గదిని పరిశీలిస్తున్న హరినాథరావు

బెలుగుప్ప, జులై 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం రోజు బిసి హాస్టల్‌ను తహశీల్దారు హరినాథరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సరైన వేళల్లో మెనూ ప్రకారం ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ఆహారం అందజేయాలని, విద్యార్థులకు స్టడీ అవర్స్‌ను ఏర్పాటు చేయాలని, అక్కడ పని చేస్తున్న వర్కర్స్‌కు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు మండలంలో ఉండే డ్రాప్ ఔట్‌ను మరల విద్యను అభ్యసించడానికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం వార్డెన్ హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు మౌలిక సదుపాయాలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, సూపరింటెండెంట్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిటి పక్కీరప్ప భవనంలో అబ్దుల్‌వహాబ్ సంతాపసభ

గుంతకల్లు, జూలై 25 ప్రభాతవార్త

పట్టణంలోని బిటి పక్కీరప్ప భవనంలో గురువారం కామ్రేడ్ అబ్దుల్‌వహాబ్ సంతాపసభను ఘనంగా నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపినాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అబ్దుల్‌వహాబ్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. మొట్టమొదటి సారిగా లేథ్ మిషన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేయడంలో కీలంగా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 1982లో పాతగుంతకల్లు హమాలీ యూనియన్ ఏర్పాటులో నాయకునిగా వున్నారన్నారు. 1997లో మున్సిపల్‌పారిశుద్ధ్య కార్మిక సంఘం ఏర్పాటు చేసి అనేక ఉద్యమాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ప్రధానంగా సిపిఐ ఆధ్వర్యంలో వేలాది మంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వాసుపత్రి, ఆర్టీసి బస్టాండ్, హంద్రీనీవా నీరు సాధించే విషయాల్లో కూడా ముఖ్యభూమిక పోషించారన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఎం పార్టీ నాయకులు దాసరి శ్రీనివాసులు, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి జిలాన్, టిడిపి నాయకులు ఖాజా, అంజుమన్ కమిటీ సభ్యులు వలిబాషా, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు రామాంజినేయులుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



సంతాపసభలో మాట్లాడుతున్న జగదీష్

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

హిందూపురం టౌన్, జూలై 25 ప్రభాతవార్త

పట్టణంలోని పాండురంగనగర్ సమీపంలో గురువారం అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. మృతి చెందిన యువకుడు హిందూపురం పట్టణంలోని ఆటోనగర్‌కు చెందిన నరసింహామూర్తి(21)గా పోలీసులు గుర్తించారు. ఘటనపై అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

- మండల సర్వసభ్య సమావేశంలో గందరగోళం



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

లేపాక్షి, జూలై 25 ప్రభాతవార్త

చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబ జీవనం చేసే ఉద్యోగులను ఇష్టారాజ్యంగా అధికారులు తొలగించడం సిగ్గుచేటని వైసిపి ప్రజాప్రతినిధులు ఏపిఎంను నిలదీశారు. గురువారం మండల స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వైస్‌ఎంపిపి అంజన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో శాఖల వారిగే సమీక్షించారు. వెలుగుశాఖలో మహిళా సంఘాలకు సంబంధించి ఏపిఎం వివరిస్తుండగా ఒక్కసారిగా



అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ఆనిమేటర్ల విషయంపై సర్పంచు అశ్వత్థనారాయణ, నాగేంద్ర, మంజునాథ్, ఎంపిటిసి సభ్యులు ఆదినారాయణ, అశ్వత్థప్పలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కనీస సమాచారం లేకుండా చిరుద్యోగులను ఉద్యోగాల నుండి తొలగించడం వారి కడుపుకొట్టడమే అన్నారు. ఇందులో మగ ఆనిమేటర్లు గత 8 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తుంటే 4 ఏళ్ల నుండి పనిచేస్తున్న వారిని ఎలా తొలగించారని ప్రశ్నించారు. పంచాయతీల్లో సర్పంచులు, ఎంపిటిసిలు వుండేది డ్రైనేజీలు శుభ్రం చేయడానికేనా లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో మా బాధ్యతలు వున్నాయో లేదా చెప్పాలని నిలదీశారు. అధికారిగా సమస్య పరిష్కరించాలే గాని అధికార పార్టీ ముసుగులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధులుగా న్యాయస్థానం ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యాశాఖకు సంబంధించిన అంశంపై ఎంఇఒ నాగరాజు మాట్లాడుతుండగా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మధ్యాహ్న భోజనం ఏజెన్సీలను తొలగించడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎంఇఒ మాట్లాడుతూ మేము ఎవరిని తొలగించడం లేదని, వారంతకు వారే స్వచ్ఛందంగా తప్పుకున్నట్లు సమాధానం ఇచ్చారు. అయితే ఇప్పటికి కూడా అధికారికంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ఎలాంటి అధికారం ఇవ్వలేదన్నారు. అనంతరం ఎంపిటిసి లలితమ్మ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వున్న ప్రతి ఎంపిటిసికి రెండు లక్షల రూపాయల పనులు కేటాయించాలని పనులు చేస్తేనే ప్రజల గౌరవిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వాసుదేవగుప్తా మాట్లాడుతూ ఆధార్ కేంద్రాల్లో ఆధార్ అప్‌డేట్ చేసుకునే విధంగా ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అయితే చాలా మంది అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కావడం పట్ల ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపి లీలావతి, సిడిపిఒ రెడ్డి రమణమ్మ, తహశీల్దార్ బాలనరసింహులు, ఏఇలు వెంకటేశులు, హనుమేనాయక్, దివ్య, మెడికల్ ఆఫీసర్ వెంకటచిరంజీవి, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇళ్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

- జాయింట్‌కలెక్టర్‌కు వినతించిన ప్రజలు



రోడ్డు నిర్వాసితులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

తాడిమర్రి, జులై 25 ప్రభాతవార్త

తాడిమర్రిమెయిన్ బజారులో గత 10 నెలల క్రితం అక్రమంగా, దౌర్జన్యంగా ఇళ్లు కూల్చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఇళ్లు కోల్పోయిన గృహ యజమానులు జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం తహశీల్దారు కార్యాలయానికి వచ్చిన జాయింట్ కలెక్టర్‌ను రోడ్డు నిర్వాసితులు కలిసి తమ గోడును విన్నవించారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, స్థానిక నాయకులు ప్రభుత్వం అనుమతిలేకున్నా దౌర్జన్యంగా దాదాపు 90 ఇళ్లను రోడ్డుకు ఇరువైపులా కూల్చి వేశారని, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష తెలిపారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు ఎటువంటి మార్క్ లేకున్నాగానీ గంట సమయం కూడా ఇవ్వకుండా వైకాపా కార్యకర్తలతో కలిసి దౌర్జన్యంగా పీకించి వేశారని ఆయన తెలిపారు. కొన్నేళ్లకు స్టే ఉన్నప్పటికీ దౌర్జన్యంగా తొలగించారన్నారు. గృహ యజమానులు పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ పైప్‌లైన్‌వేయడం, సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం, వీధిలైట్లు వేయడం తదితర కార్యక్రమాలను చేశారన్నారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులు ఇళ్లు తొలగించడానికి అనుమతి పత్రాలను అడిగినా కానీ వారు ఇవ్వలేదని జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన సమాధానం ఇస్తూ.. కోర్టులో ఉన్న విషయంపై తాము చర్చించమని ఆయన సమాధానం ఇచ్చారు. తమకు ఆదేశ పత్రాలను తెప్పించాలని కోరగా, ఆయన ఆర్డిఓతో మాట్లాడుతూ.. ఆ పత్రాలను తెప్పించమని ఆదేశాలు జారీ చేశారు. అందుకు ఆర్డిఓ ఆర్ అండ్ బి అధికారులతో సంప్రదిస్తామని తెలిపారు.

03ATP25_03ATP25.qxd 25-07-2024 PM 10:31 Page 1



## ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలి



మాట్లాడుతున్న ఏఓ శశికళ

**అనంతపురం రూరల్,జూలై 25 ప్రభాతవార్త:**
అనంత రూరల్ మండలంలో కౌలుకు సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు కౌలు గుర్తింపు కార్డు పొం దాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని శశికళ పేర్కొన్నారు. గురువారం కొడిమి, నారాయ ణ పురం ఆర్.ఎస్.కె గ్రామాల్లోని కౌలు రైతులకు ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కౌలుకు సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు కౌలు గుర్తింపు కార్డు పొందడం వలన కౌలు రైతుకు పంటలు సాగు చేసి పంట నష్టపోయిన ప్రతి కౌలు రైతుకు నష్టపరిహారం,క్రాప్ ఇన్సూరెన్స్ లబ్ది పొం దవచ్చాన్నారు. వీటితో పాటు కౌలు రైతులకు అనేక లాభాలు కలుగుతా యని కావున కౌలు చేసే ప్రతి రైతు కౌలు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళి కృష్ణ,ఉద్యాన సహాయకురాలు రాజేశ్వరి,నాగలత,అధిక మంది రైతులు పాల్గొన్నారు.

## కెకె కాలనీలో ఆధార్ సెంటర్ ఏర్పాటు

**అనంతపురం రూరల్, జూలై 25 ప్రభాతవార్త:**
అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని పిల్లిగుండ్ల కాలనీ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మె ల్యే,జిల్లా కలెక్టర్,డిపిఓ, ఎంపిడిఓల ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ పంచాయితీ కార్య దర్శి హిదయతుల్లా తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కెకె కాలనీ పంచాయితీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదుతో పాటు పేర్లు, చేర్పులు, మార్పుల కోసం ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఈ అవకాశంను విని యోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్ల లకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడం జరగడంతో పాటు అనేక మంది వారి అడ్రస్,పేర్లలో చేర్పులు,మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆధార్ సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడిం దన్నారు.ఇలాంటి కార్యక్ర మానికి శ్రీకార ం చుట్టీన రాష్ట్ర ప్రభుత్వా నికి, ఎమ్మెల్యే పరిటాల సునీతకు, జిల్లా కలెక్టర్‌కు,డిపిఓకు, ఎంపిడిఓకు ప్రజలం దరు రుణపడింటారన్నారు.



ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కార్యదర్శి హిదయతుల్లా

## పండించిన పంటపై మాత్రమే కౌలు రైతుకు హక్కు

**- వంకరాజుకాల్వ, కండ్లపల్లి ఆర్బీకేల్లో కౌలుకార్డులు వాటి ద్వార కలిగే ప్రయోజనాలపై అవగాహన**



కౌలుకార్డుల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్న ఏఓ లీనా వసుంధర

**పామిడి, జులై 25 ప్రభాతవార్త**
పండించిన పంటలపై మాత్రమే కౌలు రైతులకు హక్కు ఉంటు ందని భూమిపై కాదని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. మండల పరిదిలోని వంకరరాజు కాల్వ, కండ్ల పల్లి ఆర్బీకేలను గురువారం సందర్శించిన మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర రికార్డులను పరిశీలించి హరితవనం కార్యక్రమంలో బాగంగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మే రకు రైతులతో కలిసి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆ మె మాట్లాడుతూ పట్టాదారుడు కౌలు రైతులకు కౌలుకు ఇవ్వా ల ని సూచిస్తూ సిసిఆర్‌సి కార్డు పరిమితి కేవలం 11 నెలలు మా త్రమే అని ఈ కార్డుల ద్వార బ్యాంకు రుణాలు పంట నష్టపరి హారాలు, ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు వర్తిస్తాయని తెలిపారు. కౌలు రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కో రారు. అనంతరం ఆర్బీకేల ఆవరణలో రైతులతో కలిసి మొక్కలు నాటిన మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మొక్కలు నాటుతూ పర్యా వరణాన్ని పరిరక్షించి భావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందిద్దామని తెలి పారు. మొక్కలను నాటడం కారణంగా అవి పెరిగి నీడనిస్తూ పర్యా వరణాన్ని పరిరక్షిస్తాయని తద్వార వర్షాలు కురుస్తాయన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రకృతిని కాపాడుకోవటానికి మొక్కలను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించాల్సిన అవసరం ఎంతై నా వుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, విఏఏలు శ్రీకాంత్, వర్ష, రైతులు పుల్లన్న, ఈరన్న, సుబ్రమణ్యం, నాగభూషణం, శివా రెడ్డి పుల్లారెడ్డి, రామన్న, ప్రభాకర్‌రెడ్డి, దైవాదీనం, ఆర్బీకేల సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్బీకేల వద్ద రైతులతో కలిసి మొక్కలు నాటుతున్న ఏఓ లీనా వసుంధర.

## ఏపికి నిధుల కేటాయింపు హర్షనీయం

**శింగనమల, జులై 25 ప్రభాతవార్త**



ఎన్డీయే ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక నిధు లు కేటాయించడం పట్ల మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమో హన్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కృషితో ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కొరకు ఎన్డీయే ప్రభుత్వం 15వేలు కేటాయించడం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు, వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు హైదరాబాద్, బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌కు నిధులు కేటాయింపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాల ంటే అది చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## మందు బాటిల్‌లో ఈగ..

**శింగనమల, జులై 25 ప్రభాతవార్త**
కొందరు మద్యపాన ప్రియు లు గురువారం మండల కేం ద్రంలోని మద్యం షాపులో మద్యం కొనుగోలు చేశారు. అయి తే వారు బయటికి వెళ్లిన తర్వాత పరిశీలించగా అం దులో ఈగ కనిపించడంతో అ వాక్కయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మందు బాబులకు నాణ్యమైన మందు అందించాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.



◄మందు బాటిల్‌లో ఉన్న ఈగ

## పేద విద్యార్థులకు అండగా నిలిచిన తేజస్ చారిటబుల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్

**- మాజీ ఎమ్మెల్యే ట్రస్టు అధ్యక్షుడు సోమ్లానాయక్**



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన దృశ్యం

**పావగడ, జులై 25 ప్రభాతవార్త**
పావగడ తాలూకాలోని ప్రతిభావంత పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ తేజస్ చారిటుబుల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సోమ్లానాయక్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని హర్షితా కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ద్వితీయ పియుసిలో 90 శాతం పైగా మార్కులు సాధించిన ప్రతిభవంత విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో పాటు నగదు బహుమతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సోమ్లానాయక్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని విద్యను అభ్యసించి ఉత్తమ ర్యాంకులను సాధించాలన్నారు. ఉన్నత పదవులను పొంది తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ట్రస్ట్ సెక్రెటరీ మాజీ జడ్పి మెంబర్ గాయత్రిబాయి మాట్లాడుతూ.. సమాజ సేవ చేయదాన్ని మా తండ్రి నుంచే అలవర్చుకున్నామని ఆయన ఆశయాల కోసం పన ఇచేస్తున్నానని తెలిపారు. నేను చేస్తున్న సమాజ సేవకు మా తండ్రితోపాటు నా భర్త సహాయ సహకారాలు కూడా ఉన్నాయన్నారు. పేద విద్యార్థులకు సిఇటి కోచింగ్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలకు వాటర్ ఫిల్టర్‌ను ఉచితంగా ఇచ్చామని తెలిపారు. ఎంజిఎం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బుక్స్‌తోపాటు యూనిఫాం కూడా ఉ చితంగా అందించామన్నారు. పళ వల్లి తాండాలోని పాఠశాల, బ్యాడనూరు పాఠశాల, పావగడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులు, బుక్స్, యూనిఫాంలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. తాలూకాలోని ఏదైనా ఒక పాఠశాలను దత్తతకు తీసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం పీయుసితో పాటు పదవ తరగతిలో 90 శాతానికిపైగా మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలతోపాటు ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార ్యక్రమంలో ట్రస్ట్ మార్గదర్శి శంకరమూర్తి, ట్రెజరర్ తేజస్, డైరెక్టర్ హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోండి

**- టీఏ కాచికుంట వెంకటేష్**



ఉపాధి హామీ పనుల గురించి అవగాహన కల్పిస్తున్న కాచికుంట వెంకటేష్

**గుడిబండ, జులై 25 ప్రభాతవార్త**
గుడిబండ మండల పరిధిలోని తాళ్లకెర గ్రామ పంచాయితీలో టెక్నికల్ అసిస్టెంట్ కాచికుంట వెంకటేష్ ఇంటింటికీ వెళ్లి ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను గ్రామంలోని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక స్వావలంబన సాధించానలి ప్రజలకు సూచించారు. ఈ క్రమంలో పలువురు ప్రజలు మాట్లాడుతూ.. ఇంత వరకు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యామని ఇక నుంచి ఉపాధిహామీ పథకం పనులకు వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చిత్రలింగ తదితర ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

**పుట్టపర్తి రూరల్ జులై 25 ప్రభాతవార్త**
ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పాఠశాలలు,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ అధికారులు చట్ట వ్యతిరేఖ కార్యకలాపాల పై అవగాహన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు.డ్రగ్స్ ర్యాగింగ్,గంజాయి,బ్యాడ్ టచ్,గుడ్ టచ్,సైబర్ నేరాలు సహ బాలికల పై నేరాలు గురించి సిఐ,ఎస్ఐలు సిబ్బందితో పాఠశాలలు,కళాశాలలు సందర్శించి అవగాహన కార్యక్రమాలును నిర్వహించారు.విద్యార్థి దశలో క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.ఎక్కడైనా పాఠశాలలు కలేజి సమీపాలలో చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.కళాశాలల ప్రాంగణాల్లో కొత్త వ్యక్తులు సంచరించి అసాంఘిక కార్యక్రమాలకు చేపట్టుకుంటే వెంటనే అలాంటి కదలికపై తమ దృష్టికి తీసుకురావలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సైలు సిఐలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా ఎస్‌టి కమీషన్ మెంబర్ జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**పుట్టపర్తి, జులై 25, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమీసన్ మెంబర్ వడిత్యా శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానుల ఆధ్వర్యంలో గురువారం శిల్పారామం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా చేయించిన కేక్‌ను కట్ చేయించి వడిత్యాశంకర్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వడిత్యశంకర్ నాయక్ మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు పూజారి తిరుపాల్ నాయక్, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, కదిరి జడ్పిటిసి రాధాకృష్ణ నాయక్, జిపిఎస్ జాతీయ ఉపాధ్యాక్షులు మల్లికార్జున నాయక్, బంధుమిత్రులు, గిరిజన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మవారికి అడ్డంకులు తొలగించాల్సిందే..!

**యాడికి(తాడిపత్రి), జులై 25, ప్రభాతవార్త**



బొంబాయి రమేష్ నాయుడు, కాసా చంద్రమోహన్‌లతో చర్చిస్తున్న గ్రామస్థులు, రైతులు

**వార్త ప్రభావం**

యాడికి పెద్దమ్మ తల్లి కట్టపై నీడగా ఏర్పాటు చేసిన రేకు లను తొలగించాల్సిందేనని, అందు కు గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలని పలువురు రైతులు, గ్రామస్థులు గురువారం గ్రామ పెద్దలను కోరారు. 'అమ్మ వారి ఆదాయం.. వేడెక్కుతున్న వివాదం' అనే శీర్షికన వార్త దినపత్రికలో గురువారం ప్రత్యేక కథనం వెలు వడటంతో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్థులు స్పందించారు. గ్రామ రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు, రూపునేని రాజశేఖర్ తదితరులను కలసి పెద్దమ్మ తల్లి కట్టకు పైకప్పుగా ఏర్పాటు చేసిన రేకులను తొలగిస్తేనే వరుణదేవుడు కరుణిస్తాడనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా అరకొర వర్షాలు తప్ప సమృద్ధిగా పంటలు పండే స్థాయిలో వర్షాలు కురవలేదని, పెద్దమ్మ కట్ట పరిసరాలు వర్షానికి తడవకుండా రేకులు ఏర్పాటు చేయడంతోనే వర్షాలు సమృద్ధిగా కురవడం లేదనే భావనను బొంబాయి రమేష్‌నాయుడు వద్ద రైతులు వ్యక్తం చేశారు. అమ్మవారి పరిసరాలు వాననీటితో తడిస్తేనే తగినంత వర్షాలు కురుస్తాయని రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన నాయకులు బొంబాయి రమేష్ నాయుడు సదరు షెడ్డు నిర్మించినవారిని, భక్తులను సమావేశపరచి సామరస్యంగా పరిష్కరించు కుందామని, ఏకాభిప్రాయం మేరకు షెడ్డు తొలగించే కార్యక్రమాన్ని చేపడదామని రైతులతో పేర్కొన్నారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీని కొనసాగిస్తూ పెద్దమ్మ తల్లి ప్రాభవాన్ని కొనసాగిద్దామని అందరూ అభిప్రాయపడ్డారు.

## కౌలురైతులకు పంటసాగుదారు హక్కు పత్రంపై అవగాహన



కౌలు రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**
మండలంలోని యాడికి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం కౌలు రైతులకు పంటసాగుదారు హక్కు పత్రంపై మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు కౌలు పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ పత్రం ద్వారా కౌలు రైతులకు బ్యాంకులో రుణాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దెబ్బ తింటే ప్రభుత్వం ద్వారా పంట నష్టపరిహారం పొందవచ్చన్నారు. వ్యవసాయశాఖ ద్వారా వచ్చే పథకాలన్నీ వర్తిస్తాయని తెలియచేశారు. ఈ సిసిఆర్‌సి కార్డు కొరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులను గాని సంప్రదించాల వ్యవసాయాధికారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి, గ్రామ రెవెన్యూ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాథునికి అభిషేకాలు



**యల్లనూరు, జూలై 25 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహిం చారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## 31న సర్వసభ్య సమావేశం

**యల్లనూరు, జూలై 25 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 31వతేదీ బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ సమావేశానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి మం డల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని ఆయన తెలియచేశారు.



ఎంపిడిఓ వీర్రాజు

## ఉచిత కంటి వైద్యశిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**
మండలంలోని రాయల చెరువు గ్రామంలో లయన్స్ క్లబ్ కార్యాలయం ఆవరణలో గురువారం బెంగుళూరు శంకర కంటి వైద్యశాల సౌజ న్యంతో లయన్స్‌క్లబ్, లియో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి మొత్తం 105 మంది హాజరు కాగా వీరిలో 45 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ జోనల్‌చైర్మన్ లయన్ రవికుమార్‌రెడ్డి, సత్యనారాయణ, రామమోహన్‌రెడ్డి, ఇస్మాయిల్, శేషానందరెడ్డి, జయరామిరెడ్డి, అల్లాబకాష్, మురళీకృష్ణ, నిదనాడు రామకృష్ణ, లియో మంజునాథ్, సెక్రటరీ వికాస్ స్కూల్ రామకృష్ణ, లియో క్లబ్ సభ్యులు, శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సర్పంచు పండు అనురాధ ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం, మరుగుదొడ్ల వినియోగం గురించి ప్రజలకు అగాహన కల్పిం చారు. ప్రజలు, దుకాణదారులు ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని, మరుగు దొడ్లు లేని వారు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకొస్తే వారికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాడికి గ్రామ పంచాయతీ పరిధిలో సెప్టెంబర్ నెల చివరికి ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రమేష్‌నాయుడు, ఇఒఆర్‌డి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి, సర్పంచు పండు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డు సభ్యులు గుంత తిరుపతి, మేకల రామచంద్ర, ఎస్‌సి సెల్ కన్వీనర్ పండు శ్రీరాములు, కోటచౌదరి, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, దుకాణదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుటలో అందరు భాగస్వాములు కావాలి..ఎంపీపి

**బుక్కరాయసముద్రం, జూలై 25 ప్రభాతవార్త**



మొక్కలు పెంచాలని ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ సునీత

పర్యావరణాన్ని కాపాడుటలో ప్రజలందరు భాగస్వాములు కావాలని ఎంపిపి దాసరి సునీత అన్నారు.గురువారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు హరితనంత కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలసి మొక్కలు నాటేకా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం తోపాటు మనిషికి కావలసిన ఆక్సిజన్ మొక్కలు అందిస్తాయన్నారు.కరోనా సమయంలో ఆక్సిజన్ అందుబాటులో లేక ఎంతోమంది మరణించారని గుర్తుచేశారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.అనంతరం విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంఇఓలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుందరదేవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి కుంటలో గంజూసియా చేపల విడుదల



నీటి కుంటలో గంబూసియా చేపలను వదులుతున్న దృశ్యం

**పుట్లూరు, జూలై 25 ప్రభాతవార్త**
గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా వుండేందుకు నీటి కుంటల్లో గురువారం మండల వైద్యాధికారి శ్రీవాణి ఆధ్వర్యంలో గంబూసియా చేపలను వైద్యసిబ్బంది వదిలారు. ఈ చేపలు దోమ గుడ్లను, లార్వాలను తింటాయని తద్వారా దోమలు వృద్ధి చెందవని వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు గంబూసియా చేపలు వదలాలి



కుంటలో గంబూసియా చేపలను వదులుతున్న దృశ్యం

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**
దోమల నివారణకు మండలంలోని కొట్టాలపల్లి, పుప్పాల గ్రామాల్లోని కుంటల్లో వైద్యాధికారి అప్పయ్య ఆధ్వర్యంలో గురువారం గంబూషియా చేపలను వదిలారు. మలేరియా, డెంగ్యూ నియంత్రణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు వైద్యాధికారి తెలిపారు. గంబూసియా చేపలను తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారులు, రాయలచెరువు ప్రభుత్వ వైద్యశాలకు సరఫరా చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ రెండు కుంటలు గ్రామాలకు సమీపంలో వున్నందున ఈ కుంటల్లో నీరు ఎల్లప్పుడూ వుండడంతో దోమ లార్వాలు, దోమలు పెరగడానికి ఎక్కువ అవకాశం వుందని అందువల్ల చేపలను వదిలినట్లు వారు తెలిపారు. ఈ చేపలు దోమ గుడ్లను, లార్వాలను తింటాయని తద్వారా దోమలు వృద్ధి చెందవని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది షబ్బీర్, నాగరాజు, సుజాత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, ప్రసాద్‌రెడ్డి, ఎంపిటిసి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వీధిలైటు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## 30వవార్డులో వీధిలైట్ల ఏర్పాటు

**తాడిపత్రిఅర్బన్, జూలై 25 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణంలోని 30వవార్డులో వీధిలైట్లు పడకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన ఆదేశాల మేరకు 30వవార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున నూతనంగా వీధిలైట్లను ఏర్పాటు చేయించారు. దీంతో వార్డు ప్రజలు జె.సి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## అమరవీరులకు ఘననివాళి



నివాళులు అర్పిస్తున్న టిడిపి, బిజెపి నాయకులు

**ముదిగుబ్బ, జూలై 25 ప్రభాతవార్త**
1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరులైన వీరజవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ముదిగుబ్బలో టిడిపి, బిజెపి నాయకులు కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి అమరులైన జవాన్లకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సోముల ప్రకాష్, మనోహర్ మాట్లాడుతూ పాకిస్థాన్‌పై జరిగిన కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి నేటికి 24 సంవత్సరాలు కావస్తుండడంతో కార్గిల్ యుద్ధ విజయోత్సవాన్ని ఘనంగా జరిపారు. అంతేకాకుండా కార్గిల్ యుద్ధంలో పాల్గొని క్షతగాత్రులుగా నిలిచిన దేశ జవాన్లు, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. అంతేకాకుండా దేశంలో 150 కోట్ల మంది సురక్షితంగా జీవిస్తున్నారంటే మన దేశ సైన్యం చలువేనన్నారు. కార్గిల్ యుద్ధంలో మరణించిన అమరుల కుటుంబాలకు, క్షతగాత్రుల కుటుంబాలకు మనదేశం ఎల్లప్పుడూ అండగా వుంటూ వారికి అన్ని విధాలుగా తోడ్పాటునివ్వాలని వారు కోరారు.

## గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై విద్యార్థులకు అవగాహన

**అమడగూరు, జూలై 25 ప్రభాతవార్త**
మండలంలోని గాజులపల్లి ఆదర్శపాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్ గురువారం గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలన్నారు. సైబరింగ్ ఫోన్ కాంటాక్ట్‌తో ఇతరులకు వాట్సాఫ్‌లో చాటింగ్ చేయకుండా ఇతరులు చేసినా వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీరే చేసే వాట్యాస్ మెసేజ్‌ల వల్ల కుటుంబసభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే వుందని ప్రతి ఒక్కరు బాగా చదువుకుని తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు. తల్లిదండ్రులు మీపై ఎంతో నమ్మకంతో పాఠశాలకు పంపుతారని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచి నడవడికతో నడుచుకుంటూ చదువును కొనసాగించాలని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

04ATP25_04ATP25.qxd 25-07-2024 PM 10:16 Page 1



# ధర్మవరపు కొండప్పకు ఘనంగా నివాళులు

## - వర్ధంతిలో పాల్గొన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ - వెంకటాపురంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం





నివాళులు అర్పిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు

అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో

మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తండ్రి ధర్మవ రపు కొండన్న 4వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిం చారు. రామగిరి మండలం వెంకటాపురంలో కొండన్న ఘాట్ వద్ద పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమం లోపరిటాల సునీతతోపాటు ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ధర్మవరపు, పరిటాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అభిమాను లు, శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా కొండన్న ఘాట్ వద్ద కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. తన జీవితాన్ని ఎంతో ఉన్న తంగా తీర్చి దిద్దడంలో తండ్రి పాత్ర ఎంతో ఉందన్నారు. నా విజయంలో బాధల్లోనూ వెన్నంటే ఉన్నారన్నారు. ఆయన మరణం మాకు ఎప్పటికీ లోటేనన్నారు.

# జిల్లాను కుష్టువ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## - ఇంటింటా సర్వే నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కలెక్టరేట్ ఎఓకు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు



ఆర్.జె.రత్నాకర్ చే చెస్ టోర్నీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 25 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాను కుష్టువ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో గురువారం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టువ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కుష్టువ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్స లు అందించాలని వైద్య అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలన్నారు. జిల్లాలో దాగి వున్న కుష్టువ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో జూలై 18 నుండి ఆగస్టు 2వరకు 15 రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు.

సర్వేలు కుష్టువ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవ ు అందిస్తే ఆరు మాసాల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి వ్యక్తిని కుష్టువ్యాధి పరీక్షలు చేయా లని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్ష లు చేయాలన్నారు. అలా గే సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్యపరీక్షలు చేయిం చాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో కుష్టువ్యాధి లక్షణాలు వున్న వారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్ర చారం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశం లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి జిల్లా అధికారి డాక్టర్ అను పమ జేమ్స్, జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, డిపిఒ ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణ మేళా



రుణ చెక్కును అందజేస్తున్న బ్యాంకు ప్రతినిధులు

అనంతపురం కల్చరల్, జులై 25 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలోని విద్యుత్ నగర్‌లో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అనంతపురం శాఖ వారు నగరంలోని స్వయం సహాయక సంఘాల వారికి 3,51,00000 రుణాలను మొత్తం 18 సంఘాల వారికి బ్యాంకు ప్రాంతీయ ఉప అధికారి సవ్యసాచి జైనా వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రుణములను పొందిన మోక్షిత స్వయం సహాయక సంఘ లీడర్లు అరవింద లక్ష్మి, మాధవిలు మాట్లాడుతూ.. తమ అవసరములకు తగ్గట్టుగా ఇండియన్ ఓ వర్సీస్ బ్యాంకు వారు రుణములను సకాలంలో అందిస్తూ మా జీవితములలో వెలుగులు నింపుతున్నారని, అలాగే తాము కూడా బ్యాంకుకు సరైన సమయమునకు రుణాలను తిరిగి చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు నారాయణస్వామి, సుగుణ, కళావతి, పార్వతి, జయంతి, శిరీష, వేణుగోపాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శాఖ నిర్వహణ అధికారి అనీస్ మాట్లాడుతూ.. తమ బ్యాంక్ హౌసింగ్ రుణాలు, వ్యక్తిగత రుణాలు, ఎడ్యుకేషనల్ లోన్లు, వాహన రుణాలు, పారిశ్రామిక వేత్తలకు క ఆవాల్సి న రుణములను విరివిగా అందజేస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు కవిత, జోత్స్న, సౌజన్య, రజియ, సునీత, బ్యాంకు ఖాతాదారులు విరివిగా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

# పరిస్థితులు విషమించకముందే గత ప్రభుత్వ తప్పిదాలను చక్కదిద్దండి

## - యుటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ డిమాండ్



కలెక్టరేట్ ఎఓకు వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు




ఆర్.జె.రత్నాకర్ చే చెస్ టోర్నీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పుట్టపర్తి, జులై 25, ప్రభాతవార్త

గత ప్రభుత్వం అమలు రిపిన సంస్కరణల ఫలితంగా రాష్ట్ర విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, ప్రభుత్వ పాఠశాలలపై పిల్లల తల్లిదండ్రుల విశ్వాసం సడలిపోతోందని, పరిస్థితులు విషమించక ముందే ప్రస్తుత ప్రభుత్వం మేల్కొని గత ప్రభుత్వ తప్పిదాలను చక్కదిద్దాలని యుటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఎవో వసుంధర దేవికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, ఎం.సుధా కర్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యంగా జివో నెంబర్ 117ను వెంటనే రద్దు చేసి అక్టోబర్ 23, 2020లో 53 జీవో ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలని, ప్రీ ప్రైమరీతో పాటు 1 నుండి 5వ తరగతి వరకు ఒకే పాఠశాలలో నడపాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం, రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించడం, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలని, హైస్కూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బంది నియమించాలని, 1 కిలోమీటరుపైబడి వచ్చే విద్యార్థులకు రవాణ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్‌సమస్య పరిష్కారం, గిరిజన పాఠశాలల్లో ప్లస్ 2 స్కూల్స్ ఏర్పాటు, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పని చేస్తున్న సిఆర్‌టిలను భాషా వాలంటీర్లను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎవోకు అందించారు.

**ఆర్‌జె.రత్నాకర్‌చే చెస్ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరణ :**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యుటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సంబరాలు జిల్లా స్థాయి టీచర్స్ చెస్ టోర్నమెట్ ఆగస్టు 10వ తేదీన రెండవ శనివారం నుండి ధర్మవరం పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రారంభమౌతాయని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం.సుధాకర్‌లు తెలిపారు. ఈ మేరకు గురువారం పట్టపర్తి పట్టణంలోని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ చేతుల మీదుగా ఇందుకు సంబంధించిన టోర్నీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌కు కన్వీనర్‌గా రామకృష్ణ నాయక్ వ్యవహరిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల, పట్టణ జట్లు పాల్గొంటాయని, కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఈ టోర్నీలో పాల్గొనేందుకుఅర్హత ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, సహాధ్యక్షులు బాబు, సీతామహాలక్ష్మి, కోశాధికారి డి.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ మారుతి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తహీర్‌వలి, కె.శివశంకర్, హరికృష్ణ, రమీజాబి, సి.లక్ష్మినారాయణ, జిసి.నరేష్, వైవి.సుబ్బారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహంతేశ్వర్,మాలింగప్ప, బాబాయ్య, కిష్టప్ప, రమేష్, ఫిరోజ్‌ఖాన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ అగస్టీన్ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే



గ్రాండ్ పేరెంట్స్‌డేలోని దృశ్యాలు



మెమెంటోలను అందజేస్తున్న దృశ్యం



చిన్నారుల నృత్యాలు

అనంతపురం కల్చరల్, జులై 25 ప్రభాతవార్త

అనంతపురంలో సెయి ంట్ అగస్టీన్ పాఠ శాలలో గ్రాండ్ పేరెంట్స్‌డే గురువారం ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు బరువంటూ వృద్ధాశ్రమాలకు పంపుతూ గౌరవించని ఈ రోజుల్లో వృద్ధుల పేరిట అవ్వాతాతల దినాన్ని జరుపుతున్న ఈ పాఠశాలను కొనియాడుతూ చంద్రశేఖర్ మా ఇంట్లో మా పిల్లలు, మనుమలు, మనవరాళ్లతో కూడా చదువుతూ మంచి ప్రగతిని సాధించారంటూ పాఠశాల వైభవాన్ని మరొకరు కొనియాడారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థినులు మన తల్లిదండ్రుల వంటి వారే మన అవ్వాతాతలు అంటూ ఒక చక్కని నాటకాన్ని ప్రదర్శించారు. ముద్దులొలుకుతున్న చిట్టిపొట్టి చిన్నారులు కూడా నాట్య ప్రదర్శన చేశారు.

గత సంవత్సరం పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన సుమ్రిన్‌తాజ్‌ను వారి తల్లిదండ్రులను శాలువా, మెమెంటోతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుజాత, ఆఫీస్ అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ సంధ్య తెలుగు మీడియం పాఠశాల ఆర్‌సిఎం కరస్పాండెంట్ సిస్టర్ మేరిని, స్టిర్ అసంతని మెమెంటోలు ఇచ్చి గౌరవిం చారు. అనంతరం పాఠశాలకు విచ్చేసిన ఎన్నో వృద్ధ జంటలను మెమెంటోలతో సత్కరించారు.

# పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం నిపుణుల ప్రసంగం



మాట్లాడుతున్న యూనివర్సిటీ ఆఫ్ ఐజు సీనియర్ అసోషియేట్ ప్రొఫెసర్ ఒగవా యోషికా




మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.బి.రమేష్‌బాబు

అనంతపురం,

జులై 25 ప్రభాతవార్త ప్రతినిధి

పివికెకె ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అంతర్గత నాణ్యత హామీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిపుణుల ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జపాన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ ఐజు సీనియర్ అసోషియేట్ ప్రొఫెసర్ ఒగవా యోషికా విచ్చేశారు. ఈ కార్యక్ర మం బిటెక్ 2, 3 సంవత్సరం విద్యార్థుల విద్యా అనుభవాన్ని మెరుగుపర్చడానికి ఉద్దేశించబడింది. కుమారి సాయి హిమజా చేసిన ఆహ్వాన నృత్యంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ప్రొఫెసర్ యోషికా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి.రమేష్‌బాబు, కన్వీనర్ దీప్తి జోర్డన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.మనోహర్, ఆనంద్ దంపెల్ల పాల్గొన్నారు. ప్రొఫెసర్ యోషికా సౌత్ పోల్-అయికెన్ బేసిన్ యొక్క ఆటోమేటిక్ స్పెక్ట్రల్ క్లాసిఫికేషన్ మ్యాప్ పై కట్టిపడేసే లెక్చర్‌ను అందించారు. ఈ సరికొత్త పరిశోధన విద్యార్థులను ఆకట్టుకోవడమే కాకుండా వారికి విలువైన సమాచారాన్ని అందించింది. లెక్చర్ ప్రారంభానికి ముందు చైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, ప్రొఫెసర్ యోషికా, యూనివర్సిటీ ఆఫ్ ఐజు, పివికెకె ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఒయు) అవకాశం పరిశీలించారు. ఈ నిపుణుల ప్రసంగం విద్యార్థులకు అద్భుతమైన విద్య అవకాశం అందించి, రెండు సంస్థల మధ్య భవిష్యత్తు సహకారానికి మార్గం సుగమం చేసింది.

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

## - తగు జాగ్రత్తలు తీసుకుంటే - బీరలో అధిక లాభాలు - రైతు రఘునాథరెడ్డి



విరగ కాసిన బీరకాయలతో రైతు రఘునాథరెడ్డి



బీరకాయలను ప్యాకింగ్ చేస్తున్న దృశ్యం



ఏపుగా పెరిగిన బీర తోట

శింగనమల, జులై 25 ప్రభాతవార్త

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించ వచ్చని, మండల పరిధిలోని కొరివిపల్లి రైతు రఘునాథరెడ్డి నిరూపిం చారు. ఆయన తనకున్న భూమిలో 3 ఎకరాల్లో మొదటిసారిగా బీర సాగుచేసి న రఘునాథరెడ్డి తగు జాగ్రత్తలు తీసు కుని నాణ్యమైన విత్తనాలు వేసి బీరకు తీగ ఏర్పాటు చేసి పంటలకు ఎటువంటి తెగులు రాకుండా మందులను వాడి, నిర్లక్ష్యంచేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుని దాదాపు 10 కోతలకు 90 టన్నులు పైగానే బీర దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తక్కువ సమయంలో మంచి దిగుబడి, అధిక లాభాలు కావాలంటే కాస్తంత జాగ్రత్తలుతీసుకుని బీర సాగు చేసుకుంటే చాలని ఆయన తెలిపారు. గతంలో కూడా అనేక పంటల్లో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించించినట్లు గ్రామంలోని రైతులు ఆయనను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుకు నష్టం కలగకుండా ఉండాలంటే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

# కౌలు రైతులు పంటసాగు హక్కు పత్రాలను పొందండి

## జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ



పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

బుక్కరాయసముద్రం, జూలై 25 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలోని రైతులు భూమి యజమాని నుండి భూమిని కౌవులకు తీసుకున్నచో పంట సాగు హక్కు పత్రాలను సంబందిత గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి సాగు హక్కు పత్రాలను పొందాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామాహేశ్వరమ్మ అన్నారు.గురు వారం మండల పరిదిలోని వడియంపేట గ్రామంలో పంట సాగు హక్కు పత్రాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రైతులు భూమిని కౌవులకు తీసుకున్నచో వెంటనే యజమాని కౌలుదారు సంబందిత గ్రామ రెవిన్యూ అధికారులను సంప్రదించి పాసు పుస్తకం జిరాక్స్,రెండు ఫోటోలు దరఖాస్తు నింపి ఇచినచో పంట సాగు హక్కు పత్రాన్ని ఇస్తారని తెలియజేశారు.దీని యొక్క కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందన్నారు. భూమి యజమానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు.కౌవులు రైతుకు పంటమీద మాత్రమే హక్కు ఉంటుందని భూమి పై ఉండదని తెలియజేశారు.కౌవులు రైతుకు ప్రభుత్వం నుండి పెట్టుబడి సహాయం వస్తు ందని పంట నష్టపోతే పెట్టుబడిరాయితి, ఇన్సూరెన్సు ,పంట నష్ట పరిహారం, పంటను కనీస మద్దతు ధరతో అమ్ముటకు వీలవుతుందని తెలిపారు.కౌవులు రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,గ్రామ రెవెన్యూ అధికారి శిరీష,వ్యవ సాయ సహాయకుడు శ్రీనివాస్,ఎంపీఈఒ తిరుమలేష్,గ్రామ రైతులు తదితిరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు చిక్కీలు లేవ్...!

## సరఫరా లేక ఇవ్వడం లేదని చెబుతున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్లు - ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు చిక్కీలు కొని ఇస్తున్న వైనం - నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇదే పరిస్థితి - తెలిసినా పట్టించుకోని సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు



ప్రభుత్వం సరఫరా చేసే చిక్కీలు (ఫైల్)





చిక్కీలు కొని విద్యార్థులకు ఇస్తున్న అనంతపురం ఎస్టీ హాస్టల్ వార్డెన్ అనురాధ, హంపాపురం బీసీ హాస్టల్ వార్డెన్ మారుతి ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, జూలై 25 ప్రభాతవార్త

ప్రతి రోజు విద్యార్థులకు ఉదయం చి క్కీ ఇవ్వాలని ప్రభుత్వం మెనూ తయా రు చేసి దానిని అమలు చేయా లని జీవోను విడుదల చేసింది. కానీ ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు మాత్రం గత 42 రోజులుగా వార్డెన్లు చిక్కీలు ఇవ్వడం లే దు. చిక్కీల సరఫరా లేకపోవ డంతోనే తాము ఇవ్వడం లేదని వార్డెన్లు చెబు తుండటం విశేషం. అయితే ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు వారి విద్యార్థులకు స్వయంగా చిక్కీలు కొని ఇస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ-51, ఎస్టీ-5, బీసీ-55 హాస్టల్స్‌లో 3 నుంచి పిజి వరకు వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి విద్యార్థికి ప్రతి రోజు ఉదయం చిక్కీ ఇవ్వాలని మెనూ తయారు చేసి దానిని అమలు చేయా లని ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. కానీ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నేటి వరకు (42 రోజులు) చిక్కీలు ఇవ్వడం లేదు. తమకు ప్రభుత్వం చిక్కీలు సరఫరా చేయలేదని. ..అందువలన తాము ఇవ్వ డంలే దని వార్డెన్లు బహిరంగంగా చెబుతుండటం గమనార్హం. కానీ ఎస్టీ, బీసీ హాస్ట ల్స్‌కు కూడా ప్రభుత్వం చిక్కీలు సరఫరా చేయకపోయినప్పటికీ ఆ వార్డెన్లు మాత్రం స్వయంగా చిక్కీలు కొనుగోలు చేసి ప్రతి రోజు అందజేస్తున్నారు. ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు 42 రోజులుగా చిక్కీలు ఇవ్వడం లేదని అధి కా రులకు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహి స్తున్నారు.

కనీసం ఇప్పటికైనా సోషియల్ వెల్ఫేర్ అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రతి రోజు విద్యా ర్థులకు చిక్కీలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఈ పరిస్థితి ఒక్క అనంతపురం జిల్లాలోనే కా దు... రాష్ట్రంలోని అన్ని జిల్లాలోను ఇదే పరిస్థితి నెలకొంది. అయితే దీనిపై సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**ఎస్సీ హాస్టల్స్‌లో చిక్కీలు ఇవ్వడం లేదని తెలిసింది : ఎస్సీ,బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి**

ప్రతి రోజు విద్యార్థులకు చిక్కీలు ఇవ్వాలని ప్రభుత్వ మెనూలో వుంది. కానీ అనంతపురం జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు జూన్ 13 నుంచి వార్డెన్లు చిక్కీలు ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చింది. ఎందుకు ఇవ్వడం లేదో ఏఎస్‌డబ్ల్యూవోల ద్వారా రిపోర్టు తెప్పించుకుంటాను. ప్రభుత్వం చిక్కీలు సరఫరా చేసేంత వరకు వార్డెన్లు లోకల్‌గా చిక్కీలు కొని ఇచ్చేలా చర్య లు తీసుకుంటాము. అయితే బీసీ హాస్టల్స్‌కు కూడా ప్రభుత్వం చిక్కీలు సరఫ రా చేయలేదు. మెనూలో చిక్కీ ఉంది కాబట్టి లోకల్‌గా కొని ఇవ్వాలని వార్డెన్లకు ఆదేశాలు జారీ చేశాము. ఆ విధంగానే హాస్టల్స్ రీ ఒపెన్ అయినప్పటికీ నుంచి వార్డెన్లు చిక్కీలు కొని ఇస్తున్నారు.

**వార్డెన్లు చిక్కీలు కొని ఇస్తున్నారు : ఎస్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామాంజినేయులు :** .ప్రతి రోజు విద్యార్థులకు చిక్కీ ఇవ్వాలని మెనూలో వుంది. అయితే జిల్లాలోని ఐదు ఎస్టీ హాస్టల్స్‌కు ప్రభుత్వం నుంచి చిక్కీలు సరఫరా కాకపో వడంతో వార్డెన్లు స్వయంగా కొనుగోలు చేసి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాము. ఆ విధంగానే హాస్టల్స్ పునఃప్రారంభం నుంచి వార్డెన్లు ప్రతి రోజు చిక్కీలు కొని విద్యార్థులకు ఇస్తున్నారు.

# ఉపాధి హామీలో అక్రమాలు బయటపడేనా..?

బుక్కరాయసముద్రం జూలై 25 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాల క్రితం నుండి చేసిన వివిద పనుల పరిశీలన కోసం సమాయత్తం అవుతున్నది, ఈ తరణంలో ఉపాది హామీలో అక్రమాలు కేంద్ర సెంట్రల్ సోషల్ ఆడిట్ టీంకి కంటపడేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.మండలంలో వివిద గ్రామాల్లో రాజకీయపార్టీలకు చెందిన నాయకులు ఎలాంటి పనులు చేయకుండానే ఉపాధి హామీలో వేతనాలు పొందిన విషయం మండల ప్రజ లకు తెలుసు.

అయినా ప్రతి ఏడాది నిర్వహించే సోషల్ ఆడిట్‌లు మాత్రం మసి పూసిన మారేడు కాయ చేసినట్లు రాజకీయ నాయకులు అమలు చేస్తు న్నారు. మండలంలోని చెదుళ్ళ,జంతులూరు,పసులూరు, చెన్నం పల్లి, బొమ్మలాటపల్లి తదితిర గ్రామాల్లో తమ కుటుంబ సభ్యులు ఎలాంటి పనులకు వెళ్లకపోయినా ఉపాదిహామీ వేతనాలను పొందారు.ఈ విషయమై కొద్ది మంది అదికారుల దృష్టికి తీసుకొవచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఉపాధి హామీ పనులు చేయకుండనే చేసినట్లు ప్రజా ప్రతినిధుల కుటుంబాలకు చెందినవారు ఉన్నారు.ఇప్పటికైనా సెంట్రల్ సోషల్ ఆడిట్ బృందం అక్రమాలను బయట పెట్టి ప్రజల దృష్టికి తీసుకరావాలని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.